క్లుప్తంగా

ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు

యాదగిరిగుట్ట : మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కర్రె శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కంకల ప్రభాకర్, కోశాధికారిగా కందోజు రవికుమార్ చారి, ఉపాధ్యక్షులుగా మండల శ్రీనివాస్, చిట్యాల రాజు, సహాయ కార్యదర్శిలుగా నార నగేష్, చెన్నూరు నాగరాజు, ప్రచార కార్యదర్శిగా అంకం కార్తీక్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్‌గా పసునూరి బస్వారాజ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బీమ్మిడి మాధవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పల రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ఉపాపధ్యక్షురాలు యేశాల శారాధ, జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, చల్ల హరిరెడ్డి, తునికి దశరథ, పందిరి రమేష్, బత్తిని మహేష్, కందోజు నరసింహచారి, గుండ్లపల్లి కృష్ణ, గోపాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్న చేయూత పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మగ్గాలను పరిశీలిస్తున్న అధికారులు

రాజాపేట : నేతన్న చేయూత పథకాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, రాజేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురం, సింగారం, నెమిల, రాజాపేట, రేణికుంట తదితర గ్రామాల్లో నేతన్న చేయూత పథకానికి దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికుల మగ్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జౌళిశాఖ అధికారులు సాయికుమార్, విజయ్‌కుమార్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ

ఆలేరురూరల్ : ఆలేరు మండలం మంతపురి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ముస్కాన్ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీం ఇన్‌చార్జ్ భగవాన్ మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించేందుకు ముస్కాన్ టీమ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్, రాజు, రవితేజ, అశోక్, భవాని, హరిబాబు, అశ్విని, బాలమణి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణవానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

భువనగిరి: శరణ్‌దాస్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రణవానంద ట్రస్ట్, ఓంకార్ ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం గంజ్ ఏరియాలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ ప్రణవమయి, సభ్యులు కైలాసం, బాలనరసింహ, సాయిరాం, అశోక్‌గౌడ్, రాజు, గురునాథం పాల్గొన్నారు.

సాంబశివరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పుల్లాయిగూడెంలో ఉ. సాంబశివరావు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన స్మారక స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం సదానందం, సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లన్న, నాయకులు జక్కుల యాదగిరి, పెద్ద పిచ్చిరెడ్డి, చిన్న పిచ్చిరెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణ, ప్రవీన్, ఖాసీం పాల్గొన్నారు.

గౌళికార్ జవహర్‌లాల్ మృతి బీజేపీకి తీరని లోటు

యాదగిరిగుట్ట: బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు గౌళికార్ జవహర్‌లాల్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన జవహర్‌లాల్ మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అచ్చయ్య, కర్రె ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల చంద్రమౌళి, రాఘవుల నరేందర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వానొస్తే బస్టాండ్ చెరువే..

- వర్షాలకు జలమయంగా మారుతున్న భువనగిరి ప్రయాణికుల ప్రాంగణం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



చెరువును తలపించేలా బస్టాండ్‌లో నిల్వ ఉన్న వరద నీరు(ఫైల్)

భువనగిరి : చిన్నపాటి వర్షం కురిస్తే చాలు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ జలమయంగా మారి చెరువును తలపిస్తోంది. భువనగిరి పట్టణంలో సుమారు 45 ఏళ్ల క్రితం ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. ఈ బస్టాండ్‌కు రాష్ట్రంలోని 15 జిల్లాల నుంచి 15 నుంచి 20 డిపోలకు చెందిన బస్సులు ఇక్కడి నుంచి నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో బస్టాండ్ ఎప్పుడు ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. కాగా బస్టాండ్ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షం కురిసిన ప్రతిసారి బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలిచిపోతున్నాయి. బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీళ్లలోంచి బయటకు వెళ్లాలన్న, బయట నుంచి బస్టాండ్‌కు రావాలన్న ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. నిలిచిన నీళ్లలోంచే ప్రయాణికులు వెళ్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ ఏ గుంత ఉందో అని తెలియక భయాందోళనరు గురవుతున్నారు. వర్షం వస్తే చిన్నారులు, మహిళలు, వృద్ధులు బస్టాండ్‌కు వెళ్లలేని పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు.

లోతట్టు ప్రాంతంలో ఉండడమే..

భువనగిరి పట్టణంలోని బస్టాండ్ లోతట్టు ప్రాంతంలో ఉంటుంది. దీనికి తోడు బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న హైదరాబాద్-వరంగల్ ప్రధానరహదారి భాగం ఎత్తులో ఉండగా. బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న భువనగిరి ఖిల్లా మీదుగా వస్తున్న వరద నీరు సైతం బస్టాండ్ ఆవరణలో వచ్చి చేరుతోంది. దీనికి తోడు పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా ప్రవహించే వరద నీరు, డ్రైయినేజీల నీరు పొంగి బస్టాండ్ ఆవరణలో చేరతాయి. అయితే బస్టాండ్‌లోకి వచ్చిన వరద బయటకు వెళ్లే దారి లేకపోవడంతో ఆవరణలోనే నిల్వ ఉండి చెరువును తలపించేలా కనిపిస్తుంది. వరద నీరు వెళ్లిపోయిన తర్వాత ఏర్పడే బురదతో సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా బయటకు వెళ్లేలా చర్య తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

> **ప్రతిపాదనలు పంపాం**
>
> భువనగిరి బస్టాండ్ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షం కురిసినప్పుడు వరద నీరు వస్తుంది. బస్టాండ్‌లో నీరు నిల్వ ఉండకుండా చేసేందుకు ఇంజనీర్ల సూచనల మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపాం.
>
> – మురళీకృష్ణ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్

ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలి:ఎమ్మెల్యే



మోత్కూరు : రేషన్‌కార్డు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

మోత్కూరు : నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ వి.హనుమంతరావుతో కలిసి పాల్గొని రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు ప్రజా సమస్యలను విస్మరించి ఆస్తులు సంపాదించుకున్నారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు. సంతోషం నింపడంతో పాటు సద్వినియోగం అవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మోత్కూరు మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, తహసీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీఓ బాలాజీనాయక్, మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మెప్మా జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌కుమార్, డెప్యూటీ తహసిల్దార్ ఎం.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

అడ్డగూడూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం దళారులపాలవ్వగా నేడు సన్నబియ్యంతో పేద ప్రజలు భోజనం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతురావు, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిర ంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాగర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, సైదులు రాచకొండ రమేష్, సోమిరెడ్డి, రవీందర్‌రావు, అంజమ్మ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రొద్దటూరు, ఏదుళ్లగూడెం, మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపల్లి, దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ప్రొద్దటూరు, నాతాళ్లగూడెం గ్రామాల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీలు చిట్టెడి జనార్దన్ రెడ్డి, బడుగు సత్యనారాయణ, నూతి రమేష్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, సామ రాం రెడ్డి, నాగేశ్వర్, మల్లేశం, చిలుగురి సత్తిరెడ్డి, బంతిని లింగయ్య, గరిసె రవి, సహదేవ, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, దివీస్ ప్రతినిధులు కిషోర్ కుమార్, గోపి, నయీం పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టాప్రా (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్) అధ్యక్ష, కార్యదర్శులు పోలి శంకర్ రెడ్డి, బొమ్మకంటి బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో టాప్రా ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సవరించిన పెన్షన్ నిబంధనలను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా నాయకులు దయ్యాల బాల్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరి : హైదరాబాద్‌లోని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్‌లో శనివారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ శుక్రవారం ఒక ప్రకనలో కోరారు. సదస్సుకు కేటీఆర్, హరీష్‌రావు హాజరు కాస్నుట్లు తెలిపారు. సదస్సుకు విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి



భువనగిరి టౌన్: మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది



గుండాల : అంబాలలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ దేవేందర్‌రావు

భువనగిరిటౌన్ : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 15, 16వ వార్డుల్లో శుక్రవారం ఇంటింటికీ పూల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొని మాట్లాడారు. వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ అన్నారు. అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్ర మాన్ని నిర్వహించారు. వీధి వ్యాపారుల గుర్తింపు సర్వే చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా నాయకులు, వార్డు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు అన్నారు. మండలంలోని అంబాల గ్రామంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మురుగు కాల్వలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఏఎస్ఎం దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యశ్రీ, వసుమతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర నష్టం



విద్యార్థులకు కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

యాదగిరిగుట్ట: ఆంధ్రప్రదేశ్‌లోని బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఒగ్గు మల్లేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ జల దోపిడి అడ్డుకుందాం.. తెలంగాణ వాటాను కాపాడుకుందామంటూ పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు శుక్రవారం బనకచర్ల ప్రాజెక్ట్‌తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం బనకచర్ల ప్రాజెక్ట్‌తో కలిగే నష్టాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గోదావరి నది జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ ఎడవెల్లి రఘువరన్, కర్రె చంద్రశేఖర్, మండల ఉపాధ్యాక్షులు మోటే శేఖర్, గవ్వల రాజశేఖర్, గోపి ప్రశాంత్, సుధాగాని శ్రీకాంత్, కాధూరి కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి : డీఈఓ



మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

బీబీనగర్ : విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని భట్టుగూడెం, వెంకిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలల్లో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక విద్యా వ్యవస్థ విద్యార్థులకు పునాది లాంటిదన్నారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, రమేష్, డీఆర్పీలు వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

పోచంపల్లికి మెగా చేనేత క్లస్టర్ మంజూరు చేయాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు

భూదాన్‌పోచంపల్లి : ఇక్కత్ వస్త్రాలకు ప్రసిద్ధి చెందిన పోచంపల్లికి మెగా చేనేత క్లస్టర్ మంజూరు చేయాలని కోరుతూ పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాపోచంపల్లి టై అండ్ డై సిల్క్‌చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్ మాట్లాడుతూ పోచంపల్లికి క్లస్టర్ మంజూరైతే చేనేతలో నూతన డిజైన్ల రూపకల్పన, వృత్తి నైపుణ్యత, ఉపాధి పెరుగుతుందన్నారు. అదేవిధంగా జీఐ గుర్తింపు ఉన్న పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు ప్రింటింగ్ కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి రూ. 100 కోట్ల కార్పస్‌ఫండ్ మంజూరు చేయాలన్నారు. నకిలీ వస్త్రాలను నిరోధించి, అసలైన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను కాపాడటానికి లోగో, ట్యాగ్ ఇవ్వాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోషియేషన్ ప్రధానకార్యదర్శి ముస్కూరి నర్సింహ, గౌరవ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షుడు ఈపూరి ముత్యాలు, కుడికాల రాంనర్సింహ, కోశాధికారి మంగళపల్లి రమేశ్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, శంకరయ్య, సీత కృష్ణ, వేముల నరేశ్, కడవేరు భాస్కర్ పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాలు ప్రారంభం



వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ఆలేరు: మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసి వార్డు కార్యాలయాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కార్యాలయాల సిబ్బంది స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్‌మోహన్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఎనిర్వాన్‌మెంట్ ఇంజనీర్ నర్సింహ, బిల్ కలెక్టర్ యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌ఓ మనోహర్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయ్, సూపర్‌జర్ సుగుణ, స్టాఫ్ నర్స్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సందీప్, అంజయ్య, జయమ్మ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు విజ్ఞాన దర్శిని బృందం ఆ ధ్వర్యంలో సైన్స్ అవేర్నెస్ ప్రొగ్రాంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, పొండర్ ప్రెసిడెంట్ రమేష్, ప్రెసిడెంట్ ఆదామ్‌రాజ్, మహమ్మద్ అలీ, ప్రశాంత్, జానేశ్వర్, వెంకటాచారి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల ప్రధానకార్యదర్శిగా రేగెట్టి రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యులు అమరేందర్‌రెడ్డి, మధుసూధన్, సాంస్కృతిక కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాదూరి సురేందర్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, రోహిణిబాయి, అనిత, సత్యనారాయణ, బ్రహ్మచారి, అనిల్‌కుమార్, కృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత బిడ్డలదే



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు

మోత్కూరు : తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత బిడ్డలదేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మనోహరాచారి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రులు, వయోవృద్ధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, వయో వృద్ధుల సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు సూరోజు భాస్కరాచార్యులు, ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, రవి, కరుణాకర్, వెంకటేశ్వర్లు, భవాని, కె.మహేష్ పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ పరిశీలన



విద్యుత్ లైన్ పరిశీలిస్తున్న ఏఈ నర్సింహ

సాక్షి ఎఫెక్ట్..

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్తంభానికి బదులు తాటి మొద్దును నాటి విద్యుత్‌లైన్ ఏర్పాటు చేశారు. దీనిపై సాక్షి దినపత్రికలో 'తాటి మొద్దే.. విద్యుత్ స్తంభం' అనే శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏఈ నర్సింహ విద్యుత్ లైన్‌ను ప రిశీలించారు. త్వరలో తాటి మొద్దును తొలగించి వి ద్యుత్ స్తంభాన్ని అమరుస్తామని తెలిపారు. ఆ య న వెంట జేఎల్ఎం సోమయ్య, రైతులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కందుకూరి మురళీ కుమారుడు కందుకూరి మున్నా ఇటీవల మృతి చెందాడు. బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ బూడిద ప్రవీణ్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగ సురేష్, జంగ శేఖర్, కందుకూరి శ్రీను, సోమనర్సయ్య, నరేష్, ఎలేందర్, నరేష్ పాల్గొన్నారు.

గుండాల : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని వంగాల గ్రా మానికి చెందిన కొత్తపల్లి సురేష్‌ను శుక్రవారం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు జటంగి రాజు పరామర్శించి రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిప్పలపల్లి నరసింహ, మల్లయ్య, బుచ్చమయ్య, మల్లయ్య, మనోహర్ పాల్గొన్నారు.

ఏపీఎంగా నర్సింహ

ఆత్మకూరు(ఎం): ఇందిరా క్రాంతి పథం ఆత్మకూర్ (ఎం) మండల ఏపీఎంగా నర్సింహ నియామకమయ్యారు. ఇక్కడ ఏపీఎంగా విధులు నిర్వహించిన పకీరయ్య మోత్కూరుకు బదిలీ అయ్యారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మోత్కూరు : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదరరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ మోత్కూరు మండల కౌన్సిల్ సమావేశాన్ని పులకరం మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఈడీ లైట్లు అందజేత

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామానికి భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు మన్నె శ్రీధర్ శుక్రవారం 20 ఎల్ఈడీ లైట్లను పంచాయతీ కారోబార్ జువేద్‌కు అందజేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారం గణేష్, ప్యారారం అనిల్, కొంద్ర సాయి కుమార్, ఎర్రోళ్ల హరిబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ఆలేరు: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వార్డుకు చెందిన పత్తి వెంకటేశ్,ఆలేటి అజయ్, ఎండీ.గోరెమియా, సీసా ప్రవీణ్, మూర్తుల సంతోష్‌రెడ్డి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కుమార్ వినతిపత్రం అందజేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మిర్యాల దామోదర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూరెల్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంట గదులు శుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట హెచ్ఎం కట్టా రమేష్ తదితరులు ఉన్నారు.

శ్రావణమాస పూజలు



సీతారామచంద్రస్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో శుక్రవారం శ్రావణమాస పూజలు ప్రారంభమయ్యాయి. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ సహకారంతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, వర్కాల వెన్నెల, తూర్పాటి నర్సింహ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, చింతల విజయలక్ష్మి, నీరజ, వనం మమత, సందగళ్ల విజయ, అనురాధ, సంధ్య, అజిత, బొడ్డు నిర్మల, దాడి పద్మ, కొంపల్లి పద్మ, ఉప్పల కుసుమ పాల్గొన్నారు.

బైక్ అపహరణ

– సీసీ కెమెరాలో రికార్డు కావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఓ యువకుడు బైక్‌ను దర్జాగా చోరీ చేశాడు. ఈ ఘటనకు సంబంధించి సీసీ కెమెరాలో రికార్డు అయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల ప్రకారం.. ఈ నెల 22న అర్ధరాత్రి పట్టణ కేంద్రంలోని భాస్కర్ థియేటర్ సమీపంలో హైవే వెంట ఉన్న కెనరా బ్యాంకు వద్ద బైక్ నిలిపి ఉంది. గమనించిన ఓ యువకుడు బైక్ వద్దకు వెళ్లాడు. బైక్ కాళ్లతో హ్యాండిల్‌కు వేసిన లాక్‌ను విరగ్గొట్టాడు. అటు వైపు ఎవరూ రావడం లేదని నిర్ధారించుకుని, నెమ్మదిగా బైక్‌ను అక్కడి నుంచి తీసుకొని పరారయ్యాడు. అయితే బైక్ చోరీ ఘటనంతా అక్కడున్న సీసీకెమెరాలో రికార్డైంది. సీసీ కెమెరాలో రికార్డయిన వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.